TELUGU NEWS TIMES
# తెలుగు న్యూస్ టైమ్స్
జాతీయ దిన పత్రిక

J.M.Nayudu
Cell: 91 9840066999
SCCI
Sai Charan Comfort Inn
(Luxury Service Apartments)
Plot No. 1286 & 1345, 5th Street, Golden Colony, Anna Nagar West Extn., Mugappair, Chennai-50.
Mobile : +91 9840089859, E-mail : saicomfortinn@gmail.com

సంపుటి : 3 | సంచిక : 222 | ఆదివారం 1 నవంబరు 2024 | పేజీలు : 4 | వెల రూ. 3 | ఎడిటర్ : సిహెచ్. ముకుంద రావు | 9043514736, 9840467131 | online E-paper

- పలు జిల్లాలకు వర్ష సూచన
- తమిళనాడులో భారీ వర్షాలు
- చెన్నై ఎయిర్ పోర్టు తాత్కాలికంగా మూసివేత


అమరావతి: బంగాళా ఖాతంలో ఏర్పడిన ఫెయింజల్ తుపాను గంటకు 7 కిలోమీటర్ల వేగంతో ఉత్తర వాయవ్య దిశగా కదులుతోంది. ఇది ప్రస్తుతానికి పుదుచ్చేరికి తూర్పు ఆగ్నేయంగా 180 కిలోమీటర్లు, చెన్నైకి ఆగ్నేయంగా 190 కిలోమీటర్లు, ట్రింకోమలీ(శ్రీ లంక)కి ఉత్తర ఈశాన్యంగా 130 కిలోమీటర్లు నాగపట్టణానికి తూర్పుగా 150 కి.మీ. దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఇది వాయువ్య దిశగా కదిలి ఈ మధ్యాహ్నం సమయంలో ఉత్తర తమిళనాడు పుదుచ్చేరి దగ్గర కారైకాల్ మహాబలిపురం తీరాల మధ్య, పుదుచ్చేరికి సమీపంలో తీరం దాటే అవకాశం ఉంది. ఆ సమయంలో గంటకు 70-80 కిలోమీటర్ల వేగంతో గరిష్టంగా 90 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయి.



# దూసుకొస్తున్న ఫెయింజల్

## అక్కడక్కడ భారీ వర్షాలు

ఈ తుపాను ప్రభావంతో దక్షిణకోస్తా, రాయలసీమలో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు పడతాయి. కొన్నిచోట్ల అతి తీవ్ర భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. మిగిలినచోట్ల తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. తిరుపతి, నెల్లూరు, ప్రకాశం జిల్లాల తీరం వెంబడి 70-90కిమీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయి. ఉమ్మడి నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాల్లో ఫ్లాష్ ఫ్లడ్ కు అవకాశం ఉంది. ఆకస్మిక వరదల పట్ల లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.




## పలు జిల్లాలకు రెడ్ అలర్ట్

నెల్లూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లా, చిత్తూరు జిల్లాలకు అధికారులు రెడ్ అలర్ట్ జారీ చేశారు. ఇక్కడ భారీ వర్షాలకు అవకాశం ఉందని చెబుతున్నారు. మిగతా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. కడప, ప్రకాశం జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నారు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని చెబుతున్నారు.



## తమిళనాడు వ్యాప్తంగా పలు భారీ వర్షాలు

బంగాళాఖాతంలో వాతావరణ పరిస్థితులు అనూహ్యంగా మారడంతో తీవ్ర వాయుగుండం తుపానుగా మారింది. పుదుచ్చేరి, తమిళనాడు తీరాల వైపు బలంగా దూసుకొస్తున్న ఈ 'ఫెయింజల్' తుపాను .. మరికొన్ని గంటల్లో తీరాన్ని తాకే అవకాశం ఉంది. దీంతో తమిళనాడు వ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాజధాని చెన్నైలో ఇప్పటికే పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. వర్షాల కారణంగా విమానాశ్రయాన్ని తాత్కాలికంగా మూసివేశారు. బలమైన ఈదురుగాలులు, భారీ వర్షాలు కురుస్తుండటంతో శనివారం సాయంత్రం 5 గంటల వరకు చెన్నై ఎయిర్‌పోర్ట్‌ను తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఇప్పటికే శుక్రవారం నుంచి విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. తమ సర్వీసులను రద్దు చేస్తున్నట్లు పలు ఎయిర్‌లైన్లు ప్రకటించాయి. కొన్ని విమానాలు ఆలస్యంగా నడిచాయి. తాజాగా ఎయిర్‌పోర్టులో కార్యకలాపాలను నిలిపివేయడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. శనివారం సాయంత్రం నాటికి ఈ తుపాను కారైకాల్, మహాబలిపురం మధ్య తీరం దాటొచ్చని చెన్నై వాతావరణ కేంద్రం అంచనా వేస్తోంది. తీరం దాటేటప్పుడూ ఉద్ధృతంగా ఉండే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. భీకర గాలులు, భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

దీంతో రాష్ట్రప్రభుత్వం అప్రమత్తమైంది. ఇప్పటికే సహాయక శిబిరాలను ఏర్పాటుచేసినట్లు తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ వెల్లడించారు. తుపానును ఎదుర్కొనేందుకు సంసిద్ధత చర్యలను ఆయన దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. అటు పుదుచ్చేరిలోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. సముద్రం అల్లకల్లోలంగా మారింది. పలు ప్రాంతాల్లో నీరు చేరింది. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని ప్రభుత్వం సూచించింది.

తెలుగు న్యూస్ టైమ్స్
ఆదివారం 1 డిసెంబరు 2024

# గుత్తేదార్లకు దీర్ఘకాలం పాటు రోడ్ల నిర్వహణ

**అమరావతి** : రాష్ట్రవ్యాప్తంగా ఆర్‌అండ్‌బీ రహదారులను గుంతలు లేకుండా మరమ్మతులు పనులు చేయిస్తున్న రాష్ట్రప్రభుత్వం.. రోడ్ల అభివృద్ధికి అనేక విధానాల అమలుకు కసరత్తు చేస్తోంది. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య (పీపీపీ) విధానంలో కొన్ని రోడ్లను గుత్తేదారులకు అప్పగించడంపై సాధ్యాసాధ్యాలు పరిశీలిస్తుండగా.. మరికొన్ని రోడ్లలో నిర్వహణ దీర్ఘకాలంపాటు గుత్తేదారుకు అప్పగించి, వాటిలో ఎప్పటికప్పుడు పనులు చేయించడంపై అధ్యయనం చేస్తోంది. దీర్ఘకాల నిర్వహణ ఆధారిత కాంట్రాక్ట్ విధానంలో రోడ్లు దెబ్బతింటే వాటి మరమ్మతుల కోసం ప్రతిసారీ టెండర్లు పిలవక్కర్లేకుండా ఎంపికచేసిన గుత్తేదారుతో వెంటనే పనులు చేయించేందుకు అవకాశం ఉంటుందని ఇంజినీర్లు చెబుతున్నారు. కొత్త విధానంలో భాగంగా రద్దీ ఎక్కువగా ఉండే రాష్ట్ర రహదారుల్లో ఏడాదికి 1,300 కి.మీ. చొప్పున వరుసగా మూడేళ్లపాటు 3,900 కి.మీ. గుర్తించి, వాటికి టెండర్లు పిలిచి గుత్తేదారులను ఎంపిక చేయనున్నారు. ఆయా రహదారుల్లో గుంతలు పడినా, వర్షాలకు దెబ్బతిన్నా గుత్తేదారు మరమ్మతులు చేయాలి. వర్షాలకు రోడ్డు కోతకు గురైనా, కల్వర్టులు దెబ్బతిన్నా వాటిని సరిచేయాలి. వర్షాలకు చెట్లు కూలినా వెంటనే తొలగించాలి. రోడ్లకు ఇరువైపులా పిచ్చిమొక్కలు పెరిగితే వాటి తొలగింపు బాధ్యతనూ అదే గుత్తేదారు చూస్తారు. ఆయా పనులను ఇంజినీర్లు పరిశీలించి, అనుమతులు ఇచ్చాక చేయాలి. చేసిన పనులకే చెల్లిస్తారు. ఈ విధానంలో కిలోమీటరుకు ఏడాదికి రూ.10 లక్షల వరకు బడ్జెట్ అవసరమవుతుందని



అంచనా. తొలి ఏడాది రూ.130 కోట్లు, రెండో ఏడాది రూ.260 కోట్లు, మూడో ఏడాది నుంచి రూ.390 కోట్ల చొప్పున బడ్జెట్ కేటాయించాల్సి ఉంటుంది. బడ్జెట్‌లో కేటాయింపులు ఉంటే, ఇక పదే పదే అనుమతులు తీసుకోనక్కర్లేకుండా గుత్తేదారుతో పనులు చేయించేందుకు అవకాశం ఉంటుందని చెబుతున్నారు. ప్రయోగాత్మకంగా వచ్చే ఆర్థిక సంవత్సరంలో తొలుత 1,300 కిలోమీటర్లలో దీని అమలుపై అధ్యయనం చేస్తున్నారు. ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ)లో భాగంగా మొదటి విడత 18 రాష్ట్ర రహదారులు, రెండోవిడత 68 రహదారుల అభివృద్ధిని గుత్తేదారులకు అప్పగించేందుకు అధ్యయనం జరుగుతోంది. ఇందులో ఐదు విధానాలు పరిశీలిస్తున్నారు. డిజైన్ చేసుకోవడం, నిర్మించడం, నిధులు వెచ్చించడం, నిర్వహించడం, బదలాయించడం (డీబీఎఫ్‌వోటీ), నిర్మించు, నిర్వహించు, బదలాయించు (బీవోటీ), హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ (హామ్), టోల్ వసూలు చేయు, నిర్వహించు, బదలాయించు (టీవోటీ), ఆపరేట్, నిర్వహించు, బదలాయించు (ఓఎంటీ).. ఇలా ఐదింటిలో ఏది సరైనదో సలహాసంస్థ ద్వారా అధ్యయనం చేయిస్తున్నారు.

# దేశంలో పింఛను ఎక్కువగా ఇచ్చే రాష్ట్రం మనదే

**నేమకల్లు**: అణగారిన వర్గాలకు అండగా ఉండటమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అనంతపురం జిల్లా నేమకల్లులో పింఛన్ల పంపిణీ అనంతరం ఏర్పాటు చేసిన గ్రామసభలో సీఎం ప్రసంగించారు. రాష్ట్రంలో 64లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నామని తెలిపారు. "దేశంలో పింఛను ఎక్కువగా ఇచ్చే రాష్ట్రం మనదే. పింఛన్ల కింద ఐదు నెలల్లో రూ.18వేల కోట్లు ఇచ్చాం. పెంచిన పింఛన్లు ఏప్రిల్ నుంచి ఇచ్చాం. పింఛను 3 నెలలకోసారి తీసుకునే సౌకర్యం కల్పించాం. లబ్ధిదారుల్లో కూలీలు, కార్మికులు ఉన్నారనే ఇలా ఏర్పాటు చేశాం. ప్రజల్లో ఆనందం శాశ్వతంగా ఉండాలని కోరుకుంటున్నా. అనంతపురం జిల్లా అంటే నాకు ప్రత్యేక అభిమానం. రాయదుర్గం వెనుకబడిన ప్రాంతం. ఈ నియోజకవర్గం ఏడారిగా మారకుండా చర్యలు తీసుకున్నాం. రాయదుర్గం ప్రజల్లో వెలుగులు నింపే బాధ్యత తీసుకుంటాం. హంద్రీనీవాపై రూ.4,500 కోట్లు ఖర్చు చేశాం. రాయలసీమలోని ప్రాజెక్టులకు రూ.12,500 కోట్లు ఖర్చు పెట్టాం. ఇక్కడున్న నేమకల్లు ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యత మాది. రాయలసీమను రతనాల సీమగా మారుస్తానని హామీ ఇచ్చా" అని చంద్రబాబు అన్నారు.

**రేషన్ బియ్యం వ్యాపారులను వదిలిపెట్టం..** "పింఛన్ల పంపిణీలో పైసా అవినీతి ఉండకూడదని గట్టిగా చెప్పా. కష్టపడి పనిచేసి సంపద పెంచుతాం.. పేదలకు పంచుతాం. పేదలకు అనేక రకాలుగా మేలు చేయాలని ఉంది.. సమస్యలు కూడా ఉన్నాయి. పేద కుటుంబాల ఖర్చులు తగ్గించి..



ఆదాయం పెంచుతాం. రాష్ట్రంలో ఇప్పటికే 198 అన్న క్యాంటీన్లు ఉన్నాయి. ఇప్పటి వరకు 50లక్షల మంది గ్యాస్ బుక్ చేసుకున్నారు. సిలిండర్‌కు మీరు చెల్లించిన డబ్బు 48 గంటల్లో రిఫండ్ చేస్తున్నాం. గత ఐదేళ్లు ఇసుక దొరక్క లక్షల మంది కూలీలు ఉపాధి కోల్పోయారు. ఉచిత ఇసుక విషయంలో ఎవరు అడ్డువచ్చినా ఊరుకోను. గతంలో నాసిరకం మద్యంతో విచ్చలవిడిగా దోచుకున్నారు. మేం వచ్చిన తర్వాత నాణ్యమైన మద్యం సరఫరా చేస్తున్నాం. మత్తుపదార్థాల నిర్మూలనకు 'ఈగల్' పేరుతో డేగకన్ను ఉంచాం. గంజాయి, డ్రగ్స్ విషయంలో కఠిన చర్యలు ఉంటాయి. ల్యాండ్, శాండ్, గంజాయి మాఫియా లేకుండా చేస్తాం. రేషన్ బియ్యం కొని విదేశాలకు అమ్ముతున్నారు. రేషన్ బియ్యం వ్యాపారులను వదిలిపెట్టం.. కఠినచర్యలు ఉంటాయి. ఎక్కడ చూసినా మాఫియా, దోపిడీ ఉంది.. అంతా ప్రక్షాళన చేస్తాం" అని సీఎం స్పష్టం చేశారు.

# తిరుమలలో రాజకీయ ప్రసంగాలపై నిషేధం



**తిరుమల:** శ్రీవారి ఆలయ పవిత్రత, ఆధ్యాత్మిక ప్రశాంత వాతావరణాన్ని కాపాడేందుకు తిరుమ లలో రాజకీయ, ద్వేషపూరిత ప్రసంగాలను నిషేధించాలని తితిదే నిర్ణయించింది. గత కొంతకాలంగా కొందరు రాజకీయ నాయకులు దర్శనానంతరం ఆలయం ముందు మీడియాతో మాట్లాడుతూ రాజకీయ ప్రసంగాలు, విమర్శలు చేయడం పరిపాటిగా మారింది. దీంతో తిరుమలలో ఆధ్యాత్మిక వాతావరణానికి ఆటంకం కలుగుతోంది. ఈ నేపథ్యంలో రాజకీయ ప్రసంగాలను నిషేధించాలని తితిదే బోర్డు ఇటీవల తీర్మానించింది. దీన్ని తాజాగా అమలులోకి తీసుకువచ్చింది. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొంది.


# డిసెంబరు 5న కొలువుదీరనున్న 'మహా' కొత్త సర్కారు..?



**ముంబయి**: మహారాష్ట్రలో డిసెంబరు 5న మహాయుతి నూతన సర్కారు కొలువుదీరే అవకాశం ఉందని భాజపా సీనియర్ నేత పేర్కొన్నారు. సీఎం రేసులో దేవేంద్ర ఫడణవీస్ ముందంజలో ఉన్నారని..తదుపరి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఆయనకు ఎక్కువగా ఉందని అన్నారు. ఫడణవీస్ గతంలో రెండు సార్లు సీఎంగా, ఒకసారి డిప్యూటీ సీఎంగా బాధ్యతలు నిర్వహించారని..మరోసారి ముఖ్యమంత్రి పదవిని చేపట్టనున్నారని తెలిపారు. దక్షిణ ముంబయిలోని ఆజాద్ మైదాన్‌లో సీఎం ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అంతకు ముందు భాజపా శాసనసభా పక్ష నేతను ఎంపిక చేసేందుకు డిసెంబర్ 2న సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయుతి కూటమి 288 అసెంబ్లీ సీట్లలో 230 కైవసం చేసుకుని అధికారాన్ని నిలబెట్టుకుంది. భాజపా 132 సీట్లు గెలుచుకుని అతిపెద్ద పార్టీగా అవతరించగా, శివసేన 57, ఎన్సీపీ 41 సీట్లు గెలుచుకున్నాయి. కొత్త సీఎం ఎవరనే అంశంపై మహాయుతిలో ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ప్రభుత్వ ఏర్పాటు మరింత ఆలస్యమవుతోంది. సీఎం అభ్యర్థి రేసులో దేవేంద్ర ఫడణవీస్, మురళీధర్, వినోద్ తావ్డే, రాధాకృష్ణ విఖే-పాటిల్ వంటి ప్రత్యామ్నాయ పేర్లను అగ్రనాయకత్వం పరిశీలిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. కాగా ఈ విషయంపై ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే మాట్లాడుతూ.. సీఎం ఎంపిక, ప్రభుత్వ ఏర్పాటు విషయంలో ప్రధాని మోదీ, అమిత్ షాలదే తుది నిర్ణయమని, వారు తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటామన్నారు. దీంతో మహారాష్ట్ర సీఎం పగ్గాలు భాజపాకే దక్కుతాయని, దేవేంద్ర ఫడణవీస్ మరోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. దీంతోపాటు డిప్యూటీ సీఎంలు, కేబినెట్ బెర్తులపై స్పష్టత రానుంది.

# అప్రమత్తంగా ఉండాలి

**అమరావతి:** 'ఫెయింజల్' తుపానుపై ఏపీ సీఎం చంద్రబాబు సమీక్ష చేపట్టారు. విపత్తు నిర్వహణ శాఖ, కలెక్టర్లు, సీఎంవో, రియల్ టైం గవర్నెన్స్ అధికారులతో చర్చిం చారు. అన్ని స్థాయిల్లో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేసి చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం శుక్రవారం మధ్యాహ్నానికి తుపానుగా మారినట్లు భారత వాతావరణశాఖ పేర్కొంది. దీనికి ఫెయింజల్‌గా నామకరణం చేశారు. ఇది పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ శనివారం మధ్యాహ్నానికి కారైకాల్ (పుదుచ్చేరి), మహాబలిపురం (తమిళనాడు) మధ్యలో తీరం దాటే అవకాశముందని వెల్లడించింది. ఈ కారణంగా ఏపీలోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని విశాఖ




తుపాను హెచ్చరికల కేంద్రం ఇన్‌ఛార్జి డైరెక్టర్ కేవీఎస్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, వైఎస్సార్ జిల్లాల్లో ఆకస్మికంగా వరదలు వచ్చే ప్రమాదముందని హెచ్చరించారు.

# తిరుమలలో వర్షం..

**తిరుమల:** పెంగల్ తుపాను ప్రభావంతో ఏపీలోని పలు ప్రాంతాల్లో వర్షం పడుతోంది. తిరుమలలో నిన్న రాత్రి నుంచి ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. మరోవైపు దట్టంగా కమ్మేసిన మంచు, పెరిగిన చలి కారణంగా.. భక్తులు సురక్షిత ప్రాంతా ల్లో ఉండాలని తితిదే సూచించింది. పాపవినాశనం, శ్రీవారి పాదాలు మార్గాలు తాత్కాలికంగా మూసివేశారు. వృక్షాలు విరిగిపడే ప్రమాదం ఉండటంతో తితిదే ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంది. నెల్లూరు జిల్లా కావలి, అల్లూరు, దగదర్తి, బోగోలు మండలాల్లో వర్షాలు కురుస్తున్నాయి. తుమ్మలపెంట సముద్ర తీరం వద్ద భారీగా అలలు ఎగసిపడు తున్నాయి. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని అధికా రులు హెచ్చరించారు.





## ప్రజల్లో హెచ్ఐవి, ఎయిడ్స్ పట్ల అవగాహన కల్పించాలి : స్టాలిన్



**విల్లివాకం న్యూస్:** ప్రజల్లో హెచ్ఐవి, ఎయిడ్స్ పట్ల అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. తమిళనాడు ప్రభుత్వం మరియు ప్రభుత్వేతర సంస్థలు హెచ్ఐవి నివారణ పనులను సమర్థ వంతంగా అమలు చేయడం వల్ల, తమిళనాడులో హెచ్ఐవి సంక్రమణ సంభవం జాతీయ రేటు 0.23 శాతం నుండి 0.16 శాతానికి తగ్గింది.తమిళనాడులో హెచ్ఐవి/ఎయిడ్స్ రహిత రాష్ట్రాన్ని సృష్టించేందుకు కట్టుబడి ఉన్నాను, హెచ్ఐవి/ఎయిడ్స్ సోకిన వ్యక్తి మనలో ఒకడనే విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, వారిని మానవత్వంతో ఆదరించి, ఆదరించాలని మీ అందరినీ కోరుతున్నాను.

## నిరంతరాయంగా విద్యుత్ సేవలు



**విల్లివాకం న్యూస్:** తమిళనాడులో ఈ తుఫానును ఎదుర్కొనేందుకు తమిళనాడు ఎలక్ట్రిసిటీ బోర్డు తరపున తీసుకున్న ముందుజాగ్రత్త చర్యలను విద్యుత్, ప్రొహిబిషన్ మరియు రెగ్యులేటరీ వ్యవహారాల మంత్రి సెంథిల్ బాలాజీ పరిశీలించారు. మిన్నాగంలో విద్యుత్ బోర్డు విద్యుత్ వినియోగదారుల సేవా కేంద్రం పరిశీలించారు. తుపాను తీరం దాటే సమయంలో చెన్నై, తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్పట్టు, కడలూరు, విల్లుపురం జిల్లాల్లో భారీ వర్షాలు, గంటకు 60 నుంచి 90 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలియజేసినట్లు మంత్రి ప్రజలను కోరారు. అటువంటి బలమైన గాలుల సమయంలో మాత్రమే ప్రజల భద్రత కోసం ఛార్జర్‌లను మూసివేయాలని సూచించారు. విద్యుత్ సిబ్బంది అవసరమైన భద్రతా పరికరాలతో పునరుద్ధరణ పనుల్లో నిమగ్నమవ్వాలని ఆయన కోరారు. పునరుద్ధరణ పనుల్లో నిమగ్నమైన కార్మికులకు ఆహారం, వసతితో సహా అన్ని భద్రతా ఏర్పాట్లు చేసినట్లు మంత్రి హామీ ఇచ్చారు. ఏ కారణం చేతనైనా అధికారులందరూ తమ మొబైల్ ఫోన్లను స్విచాఫ్ చేయవద్దని, దీనిని అతిక్రమించిన వారిపై తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. విద్యుత్ సేవలు, విద్యుత్ తీగ కిందికి వేలాడు తున్నట్లయితే. విద్యుత్ స్తంభాలు విరిగిపోయినా, కూలిపోయినా, కరెంటు అంతరాయానికి సంబంధించిన ఫిర్యాదులు వచ్చినా వెంటనే రాష్ట్రంలోని 24 గంటల విద్యుత్ వినియోగదారుల సేవా కేంద్రాన్ని 94987 94987 నంబర్‌లో సంప్రదించాలని ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

## హైదరాబాదులో గిరి షోరూమ్ ప్రారంభం



**విల్లివాకం న్యూస్:** భారతీయ సంప్రదాయ, ఆధ్యాత్మికపరమైన ఉత్పత్తులలో తనకంటూ ప్రముఖ స్థానాన్ని పొందిన 'గిరి' సంస్థ హైదరాబాద్ మల్కాజ్ గిరిలో సరికొత్త షోరూంను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక సంబంధాలను వ్యక్తిగత మరియు కుటుంబ సమూహ పరముగా మెరుగుపరిచే విధంగా అధిక నాణ్యత మరియు సాంప్రదాయ బద్ధమైన వస్తువులను అందించుటలో గిరి తమ నిబద్ధతను కొనసాగిస్తున్నది. అందుకుగాను ఈ సంస్థ మల్కాజ్ గిరి షోరూమ్‌లో ఆధ్యాత్మిక పుస్తకాలు, పూజా సామాగ్రిలు, సాంప్రదాయ వస్త్రములు, భక్తి పాటలు ఇంకా మరెన్నో రకరకాల వస్తువులను అత్యున్నత నాణ్యత మరియు ప్రామాణికత చెక్కు చెదరక అందించడమే తమ లక్ష్యంగా భావిస్తుంది. ఈ షోరూము మల్కాజ్ గిరి స్థానికులే కాక దాని చుట్టుపక్కల ఉన్న ప్రాంతాల వారికి కూడా ఎంతో ఇంపైన షాపింగ్ అనుభవాన్ని అందించడంలోను, స్వాగత సత్కారాలలోను మనసులను రంజింప చేస్తుంది. దీంతో వినియోగదారులను షోరూమ్ కు పదేపదే తీసుకువస్తుంది అనేదే ఈ సంస్థ నమ్మకము. అంతేకాదు షోరూంకు విచ్చేసే కస్టమర్లను తమ కుటుంబంలో ఒకరిగా భావించి వారి కి అవసరమైన ఆధ్యాత్మిక మరియు సాంప్రదాయ వస్తువులను విస్తృతశ్రేణిలో అందించడాన్ని తమ లక్ష్యంగా భావిస్తుంది. ఈ సందర్భంగా గిరి సంస్థ డైరెక్టర్ శ్రీమతి శారదా ప్రకాష్ మాట్లాడుతూ హైదరాబాదులో తమ గిరి సంస్థను విస్తరించడం అత్యంత ఆనందాన్ని అందిస్తుందని, అంతేకాక అధిక నాణ్యత గల ఆధ్యాత్మిక మరియు సంప్రదాయ వనరులను హైదరాబాదు నివాసులు అతి సులభంగా పొందేందుకు అనుకూలమైన పరిస్థితులను అందించడమేకాక తమ ఊపిరిగాను భావిస్తుందన్నారు.

## డ్రైనేజీ పనులు కేవలం ఫోటో షూట్ : ఈపీఎస్

**అన్నానగర్ న్యూస్:** ఏఐఏడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి ఎక్స్ సైట్ పోస్టు....

ఫెంజల్ తుపాను కారణంగా చెన్నైలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. చెన్నై వాతావరణ శాఖ ఇచ్చిన సమాచారం ఆధారంగా ప్రజలందరూ ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మరియు సురక్షితంగా ఉండాలని అభ్యర్థించారు.వర్షపు నీటి పారుదల పనుల కోసం డీఎంకే పాలకులు తీసిన ఫోటోషూట్‌లు ఖాళీ ప్రకటనలేనని నేటి చెన్నై రోడ్లు బట్టబయలు చేశాయి. ఇక వారిని నమ్మి ప్రయోజనం లేదు!అందువల్ల, నా సూచనల ప్రకారం, @AIADMKITWINGOFL తరపున # RapidResponseTeam ఏర్పాటు చేయబడింది.ఈ క్లిష్ట తరుణంలో చెన్నై వాసులు తమకు అవసరమైన సహాయం కోసం ఏ సమయంలోనైనా అసోసియేషన్ వాలంటీర్లను సంప్రదించవచ్చని ఆయన ట్వీట్ చేశారు.

## వైద్యరంగంలో డాక్టర్ సౌజన్య ఎనలేని సేవలు



**విల్లివాకం న్యూస్:** 25 సంవత్సరాల వైద్య అనుభవం, కోవిడ్ మహమ్మారిలో ప్రాణాలను పణంగా పెట్టి బాధ్యతా భావంతో సేవ చేయడం, శ్రామిక శిబిరాల్లో నిత్యావసర సరుకుల పంపిణీలో అత్యుత్తమ పురస్కారాలను, సత్కారాలను డాక్టర్ సౌజన్య అందుకున్నారు. వర్షపు తుఫానుల్లో చిక్కుకున్న వారికి సహాయం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండటం వారి సేవా దృక్పథానికి నిదర్శనం.

డాక్టర్ సౌజన్య దుబాయిలో అనేస్తేషియా నిపుణురాలు మరియు నొప్పి నిపుణురాలు.

అదనంగా సర్టిఫైడ్ వాస్తు కన్సల్టెంట్, లైఫ్ కోచ్, మరియు ఎన్ఎల్పీ ప్రాక్టీషనర్ కూడా.

ఆమె విజయాలు మరియు ప్రశంసలు : గల్ఫ్ న్యూస్ మరియు బీయింగ్ షి 2024 నుండి ఆరోగ్య విభాగంలో ఎక్సెలెన్స్ అవార్డ్. కోవిడ్ మహమ్మారిలో క్రిటికల్ కేర్ ఫ్రంట్ లైన్, హెచ్.హెచ్ షేక్ హమదాన్ నుండి ప్రశంసల గుర్తింపు.

2017 లో గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ప్రపంచంలోనే అతిపెద్ద కిడ్నీ శస్త్రచికిత్సలో భాగమైన అనస్థీషియాలజిస్ట్, మరియు పోస్ట్ ఆపరేటివ్ నొప్పి నిపుణురాలిగా అత్యుత్తమ నైపుణ్యం చూపించారు.

2018లో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లో తెలుగు మరియు కన్నడ మహిళల కోసం వుమెన్ ఎక్సెలెన్స్ అవార్డ్ అందుకున్నారు. 2024 యూఏఈ తుఫాన్లు మరియు వర్షాలు సమయంలో రైన్ సపోర్ట్. యూఏఈ డాక్టర్స్ ఫేస్ బుక్ పేజీ ద్వారా





సహాయ కార్యక్రమాలు నిర్వహించారు.

తెలుగు మహిళల కోసం మనేమ్ ఫేస్ బుక్ పేజీని రూపొందించారు. యూఏఈ తెలుగు వైద్యుల కోసం కార్యక్రమాలను నిర్వహించారు.

డిఎన్ఎస్ ఏఐ ఎమిరేట్ ఫేస్ బుక్ వేదికలో భారతీయ మహిళా వైద్యులందరినీ కలిపి స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఇది పిఎంఓ ఇండియా సహా పలు సామాజిక మాధ్యమాల్లో ప్రశంసలు పొందారు. 2024 భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కార్మిక శిబిరాలకు 500 నిత్యావసర సరుకుల సంచులను పంపిణీ చేశారు.ఐపీఎఫ్ తెలంగాణ కోర్ బృందంతో కలిసి 2024 బతుకమ్మ ఉత్సవాలను దుబాయిలో నిర్వహించారు. ప్రసవ సమయంలో మహిళలకు నొప్పి ఉపశమనం కల్పించడం, క్యాన్సర్ నొప్పితో బాధపడే పిల్లల కోసం సేవలందించడం చేశారు. జీవిత కోచ్, యుక్తవయస్కులు మరియు తల్లిదండ్రుల న్యూరోలింగ్విస్టిక్ ప్రక్రియలపై దృష్టి సారించి, కుటుంబాలలో సంతోషకరమైన భవిష్యత్తును సృష్టించడంలో సహాయం చేశారు.

With best compliments from
Rtn, J.S.K. Naidu
Proprietor
9840066772



NATIONAL INDUSTRIAL SECURITY AGENCY
Specialized in security services
The best & Reliable Security Services for
Institutions
Industries
Commercial Offices
Apartments
Bungalows
Hospitals
Banks
Bouncer Ceremonial Functions & Events



JSK SECURITY SERVICES (P) LTD
Specialized in investigation of



Matrimonial
Thefts
Finger Prints
Pre & Pro Bio Data of Employees
Company records of Employees

NISA SECURITY
No.28/24, 1st Main Road, Jai Nagar, Arumbakkam, Ch-106
Ph: 044-43531187 | Mobile: 98400 39394 | 98400 28888
E-Mail: nisaagency01@gmail.com
15



# యుద్ధ ప్రాతిపదికన తుఫాను నివారణ చర్యలు

**గిండి న్యూస్:** బంగాళాఖాతంలో ఫెంజల్ తుపాను ఏర్పడిన నేపథ్యంలో శుక్రవారం రాత్రి నుంచి చెన్నై సహా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి.ఫెంజల్ తుఫాను చెన్నైకి 90 కి.మీ- మామల్లపురం నుండి 50 కి.మీ- పుదుచ్చేరికి 80 కి.మీ దూరంలో ఉంది.మామల్లపురం-మరక్కానం మధ్య తుపాను తీరం దాటుతుందని వాతావరణ శాఖ తెలిపింది.దాని ప్రతిధ్వనితో చెన్నైలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది.ఈ సందర్భంలో, దీనికి సంబంధించి మధ్యాహ్నం 3 గంటల వరకు వర్షం కారణంగా నీరు చేరిన ప్రాంతాలు, సహాయక శిబిరాల పనితీరు, ప్రజల భద్రత, కంట్రోల్ రూంకు వస్తున్న కాల్స్ వివరాలను అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆ సమయంలో మంత్రి శేఖర్ బాబు, మేయర్ ప్రియ సహా ప్రభుత్వ అధికారులు ఉన్నారు.అనంతరం మీడియాతో సమావేశమైన ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ.... వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది. తుపాన్లు, వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా యుద్ధప్రాతిపదికన పనులన్నీ చేపడుతున్నారు. లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న 193 మందిని తీసుకొచ్చి 8 సహాయ శిబిరాల్లో ఉంచారు. 1,700 మోటారు పంపులతో వర్షపు నీటిని బయటకు పంపుతున్నారు. హైడ్రాలిక్ ట్రీ సా, హైడ్రాలిక్ నిచ్చెన వంటి 500 ఉపకరణాలు సిద్ధంగా ఉంచబడ్డాయని పేర్కొన్నారు.

# అడ్వెంట్జ్ గ్రూప్ రిటైలర్ల సమావేశం విజయవంతం

**గుంటూరు న్యూస్ :**ఈరోజు విజయవాడ రీజన్ పరిధిలోని నరసరావుపేట మార్కెట్‌లో రిటైలర్ల సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో అడ్వెంట్జ్ గ్రూప్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్. కృష్ణ మూర్తి (డీజీఎం), డా. సుధానంద్ (డీజీఎం-ఎడిఎల్), ఎస్ఎండీ రఫీ (ఎండీఓ), మరియు ఎం. శ్రీనాథ రెడ్డి (ఎంఓ) పాల్గొన్నారు. సమావేశంలో, ఎస్ఎండీ రఫీ (ఎండీఓ) గారు కంపెనీ లక్ష్యాలు, విలువలు, వ్యాపార విధానాలు, మరియు ఫీల్డ్ కార్యకలాపాల గురించి వివరించారు. రైతుల సమక్షంలో వివిధ పంటలపై నానో శక్తి డిఎపి ప్రయోజనాలను ప్రదర్శించారు. డా. సుధానంద్ (డీజీఎం-ఎడిఎల్) గారు ఎస్పీఎన్ ఉత్పత్తుల వివరాలను, జైప్మెట్ ప్లస్, బయో20, పూర్ణ, నానో శక్తి యూరియా, నానో శక్తి డిఎపి ఉత్పత్తుల ప్రయోజనాలను వివరించారు. ఎస్. కృష్ణ మూర్తి (డీజీఎం) గారు ప్రస్తుత మార్కెట్ పరిస్థితులు, అమ్మకాల ప్రాముఖ్యత, మరియు



కంపెనీ విధానాలను వివరించారు. అలాగే రబీ సీజన్ కోసం పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ప్రాంతీయ మార్కెట్ పరిస్థితులు, అడ్వెంట్జ్ ఉత్పత్తుల లభ్యత, మరియు చానల్ భాగస్వాములతో సప్లై మద్దతు, మార్కెటింగ్ కార్యకలాపాలపై చర్చ జరిగింది.

**చానల్ భాగస్వాముల అభిప్రాయం:** అడ్వెంట్జ్ గ్రూప్ సమావేశం నిర్వహించడంపై చానల్ భాగస్వాములు హర్షం వ్యక్తం చేశారు.

# కాలాన్ని ఎదురీదిన మహాకవి గురజాడ

**విజయనగరం :** కాలాన్ని ఎదురీదిన మహాకవి గురజాడ అని మాజీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి ఎన్వీ రమణ శ్లాఘించారు. ఎన్నో ఆటంకాల ను, ఎన్నో విమర్శలను ఎదుర్కొని కన్యాశుల్కమనే గొప్ప నాటకాన్ని సమాజానికి అందించారన్నారు. తన సొంత వర్గంలోనే ఉండే అవలక్షణాలను ధైర్యంగా ప్రజలకు చెప్పడానికి ఎంతో సాహసం కావాలన్నారు. తన వాళ్ల గురించి నిజాయితీ మాట్లాడేందుకు, రచన చేసేందుకు తెగింపు ఉండాలన్నారు. రాయ డం వరకే పరిమితమయ్యే అంశం కాదన్నారు. అది సమాజంలో చర్చనీయాంశంగా మారుతుం దన్నారు. ఎవరో ఏమో అనుకుంటారని కనీస స్థాయి లో కూడా ఆలోచన చేయలేదన్నారు. సమాజాన్ని సంస్కరించాలన్న లక్ష్యంతో కలంపట్టిన యోధుడు గురజాడ అన్నారు. గురజాడ పురస్కార సభకు ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కన్యాశుల్కంలో ఆయన తీర్చిదిద్దిన పాత్రలు ఇప్పటికీ సజీవంగా ఉన్నాయన్నారు. అందువలనే కన్యాశుల్కం నేటికీ జీవంతో ఉందన్నారు. ఒక రచన ఇంత కాలం బతికి ఉండడం రచయిత గొప్పతనమైతే, ఆ రచనలో లేవనెత్తిన అంశాలు నేటికీ కొనసాగడం దురదృష్టకర మన్నారు. కన్యాశుల్కం ఒక్కటే మారిందన్నారు. మిగిలిన సామాజిక రుగ్మతులు అన్నీ కూడా కొనసాగుతున్నాయన్నారు. ప్రధానంగా ఈ కథ అన్ని వర్గాల వారికీ, అన్ని స్థాయిల గల వారికీ అర్థం కావడానికి ఆ భాషా వినియోగమేనని అన్నారు. ఆనాటి వరకూ గ్రాంథిక భాషలో రచనవ్యాసాంగం కొనసాగేదని అన్నారు. అది కేవలం పండితులకే పరిమితం అయ్యిందన్నారు. అటువంటి దశలో వ్యవహారిక భాషకి పట్టం కడుతూ గురజాన రచన లు చేశారన్నారు. తెలుగు భాషను పరిరక్షించు కోవల్సిన బాధ్యత తెలుగు జీవులుగా మనపై ఉందన్నారు. మాతృభాషను పరిరక్షించుకోవడం ద్వారా మాత్రమే ఓ జాతి పది కాలాలపాటు పదిలం గా ఉంటుందన్నారు. పరాయి భాషను నేర్చుకోవడం తప్పుకాదన్నారు. కాని, తన సొంత బాషను ద్వేషిం చడం సరికాదన్నారు. తెలుగులో ప్రాథమిక విద్యను బోధించడం వలన పిల్లలు ఎదగడానికి ఎంతో తోడ్పడుతుందని విద్యా నిపుణులు చెబుతున్నా రన్నారు. ఇవేవీ పట్టించుకోకుండా ఒకసారిగా ఇంగ్లీష్ మీడియాన్ని ప్రవేశపెట్టాలని పాలకులు నిర్ణయించడం సరికాదన్నారు. మహాకవి గురజాడ పురస్కారాన్ని తాను అందుకోవడం గర్వపడుతు న్నానని పురస్కార గ్రహీత మీగడ రామలింగస్వామి అన్నారు. తన జీవితంలో ఎన్నో గొప్పగొప్ప అవార్డు లు వచ్చినా, గురజాడ పురస్కారం ఇచ్చినంత సంతృప్తి మరొకటి ఇవ్వలేదన్నారు.

# మైనింగ్ కార్యకలాపాలను అనుమతించబోము

**విల్లివాకం న్యూస్:** టంగ్‌స్టన్ మైనింగ్ కార్యకలాపాలను అనుమతించబోమని మంత్రి దురై మురుగన్ విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. మదురై జిల్లాలోని మేలూర్ ప్రాంతంలోని గ్రామాల్లో టంగ్‌స్టన్ మైనింగ్ కార్యకలాపాలను నిర్వహించడానికి హిందుస్థాన్ జింక్ కంపెనీకి కేంద్ర ప్రభుత్వం లైసెన్స్ మంజూరు చేసింది. ఈ మైనింగ్ పనుల వల్ల ఆయా గ్రామాల్లో నివసించే రైతుల జీవనోపాధి దెబ్బతింటుందని, దీనిపై ఈ ప్రాంత ప్రజలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు.

ఈ పరిస్థితిలో, మేలూరు ప్రాంత ప్రజల జీవనోపాధిని ప్రభావితం చేసే ఎలాంటి మైనింగ్ కార్యకలాపాలకు ఎప్పటికీ అనుమతి ఇవ్వబోమని, హిందుస్తాన్ సింక్ కంపెనీకి జారీ చేసిన మైనింగ్ లైసెన్స్‌ను రద్దు చేయాలని తమిళనాడు ప్రభుత్వం హామీ ఇచ్చింది. ముఖ్యమంత్రి చేస్తున్న ఈ నిశ్చ యాత్మక చర్యకు ప్రజల ఆమోదాన్ని సహించలేని



కొందరు కేంద్ర ప్రభుత్వం నుండి తమిళనాడు ప్రభుత్వం ఈ మైనింగ్ లైసెన్స్‌ను ఆమోదించిందని దురుద్దేశ పూర్వకంగా ప్రచారం చేస్తున్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం కూడా ఈ లైసెన్సు ఇచ్చే ముందు రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాలను తీసుకున్నట్లు తప్పుడు సమాచారం ఇచ్చింది. దీనికి సంబంధించిన వాస్తవాన్ని నేను వివరిస్తున్నట్లు తెలిపారు.

## స్థానికులకు 3న తిరుమల శ్రీవారి దర్శనం

**తిరుమల:** తిరుపతిలోని స్థానికులకు తిరుమల శ్రీనివాసుడి దర్శనాన్ని తితిదే ధర్మకర్తల మండలి ఇటీవల పునరుద్ధరించింది. ఈక్రమంలో డిసెంబర్ 1న తిరుపతి మహతి ఆడిటోరియంలో, తిరుమలలోని బాలాజీ నగర్‌లోని కమ్యూనిటీ హాల్‌లో ఉదయం 5 గంటలకు టోకెన్లు జారీ చేయనున్నారు. తితిదే ధర్మకర్తల మండలి నవంబర్ 18న జరిగిన తొలి సమావేశంలో ప్రతి నెలా మొదటి మంగళవారం స్థానికులకు శ్రీవారి దర్శనం కల్పించాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు డిసెంబర్ 3న (మొదటి మంగళవారం) స్థానికులకు శ్రీవారి దర్శనం కల్పించేందుకు తితిదే ఏర్పాట్లు చేస్తోంది. తిరుపతి అర్బన్, తిరుపతి రూరల్, చంద్రగిరి, రేణిగుంట మండలాలతో పాటు తిరుమలకు చెందిన స్థానికులు తమ ఆధార్ ఒరిజినల్ కార్డును చూపించి టోకెన్లు పొందవచ్చని తితిదే తెలిపింది.

## 12 న 'స్వర్ణాంధ్ర-2047' ఆవిష్కరణ

**అమరావతి:** స్వర్ణాంధ్ర- 2047 దార్శనిక పత్రాన్ని డిసెంబరు 12న ప్రజల సమక్షంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించనున్నారు. ఆంధ్రప్రదేశ్‌ను 2047 నాటికి దేశంలోనే నంబర్1గా నిలిపే లక్ష్యంతో 10 సూత్రాలతో రూపొందించిన పత్రాన్ని చంద్రబాబు ఇప్పటికే విడుదల చేశారు. నిపుణులు, ఏజెన్సీలు, మేధావులతోపాటు 17లక్షల మంది ప్రజలు తమ అభిప్రాయాలను తెలియజేశారు. దార్శనిక పత్రంపై సచివాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. నీతి ఆయోగ్‌తోపాటు ప్రతిష్ఠాత్మక సంస్థల సహకారంతో తయారు చేస్తున్న డాక్యుమెంట్‌ను ప్రజల ముందుంచాలని ఆయన సూచించారు. లక్ష్యాలను సాధించేందుకు అనుసరించాల్సిన ప్రణాళికపై చర్చించారు. జిల్లా, నియోజకవర్గం, మండలస్థాయి వరకు అభివృద్ధి చేసేందుకు వీలుగా.. విజన్ డాక్యుమెంట్‌ను సిద్ధం చేస్తున్నట్లు అధికారులు ఆయనకు వివరించారు. సమీక్షలో సీఎస్ నీరభ్‌కుమార్ ప్రసాద్, వివిధ శాఖల కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

## నేడు 7 జిల్లాలలో వైద్య శిబిరాలు

**గిండి న్యూస్:** శుక్రవారం బంగాళాఖాతంలో ఏర్పడిన ఫెంజాల్ తుఫాను నిన్న రాత్రికి కారైకాల్ మరియు మామల్లపురం మధ్య పుదుచ్చేరి సమీపంలో తీరాన్ని తాకనుందని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావంతో చెన్నై సహా పలు జిల్లా ల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.ఇక చెన్నై, చెంగల్పట్టు సహా పలు జిల్లాల్లో శుక్రవారం రాత్రి నుంచి భారీ వర్షాలు కురిశాయి. దీంతో పలుచోట్ల వర్షపు నీరు చేరింది. జనం ఇళ్లలోనే పడిగాపులు కాసే పరిస్థితి నెలకొంది.ఈ పరిస్థితిలో నేడు తమిళనాడులోని 7 జిల్లాల్లో వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు మంత్రి మా.సుబ్రమణ్యం తెలిపారు. చెన్నై, తిరువ ళ్లూరు, చెంగల్‌పట్టు, కాంచీ పురం, విల్లు పురం, కళ్లకురిచ్చి, కడలూరులోని 7 జిల్లాల్లో నేడు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు 500 వైద్య శిబిరాలు నిర్వహించనున్నారని తెలియజేశారు.

